# జనమంతా బీఆర్ఎస్ వైపే

మంగళ హారతులతో స్థానికుల నీరాజనం

- రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత పాదయాత్ర

## జోరందుకున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

కంటోన్మెంట్, అక్టోబర్ 21: కంటోన్మెంట్‌లో గులాబీ ప్రచారం దూకుడు పెంచింది. సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్ఎస్‌ను సొంత పార్టీలా ఆదరిస్తున్నారు. ఈ క్రమంలో కంటోన్మెంట్‌లో నాలుగో రోజు బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గత పదేండ్లుగా ముందుకు సాగుతున్న కేసీఆర్ సర్కారును మరోసారి ఆశీర్వదించాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఓటర్లను అభ్యర్థించారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయిన్‌పల్లి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ రెండో వార్డు ఇన్‌చార్జి టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నానగర్, అర్జున్ నగర్, సీబీఎన్ నగర్, నాగమ్మ టెంపుల్ లైన్, బీరప్ప టెంపుల్ గల్లీ, మైసమ్మ టెంపుల్ గల్లీ, ఇందిరమ్మ నగర్‌లలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో లాస్యనందిత, నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును వివరించారు. ఈ సందర్భంగా లాస్యనందితకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది.

జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలతో లాస్యనందితకు మద్దతు తెలిపారు. అనంతరం లాస్యనందిత మాట్లాడుతూ... మినీ ఇండియాగా ప్రఖ్యాతిగాంచిన కంటోన్మెంట్ నియోజకవర్గంలో అన్నిమతాలు, భాషలు, కులాల వారు ఉన్నారని.. అందరికీ అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గడప గడపకు చేరేలా కృషి చేస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్నలాగే ప్రజలందరికీ అందుబాటులో ఉంటామన్నారు. ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఇందిరమ్మనగర్‌లో ఓ చిన్నారికి స్నానం చేయిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత



ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్జున్‌నగర్‌లో ఓ హోటల్ వద్ద పూరీలు వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత

### అక్కున చేర్చుకుంటున్న జనం

పాదయాత్రలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఏ ఇంటికెళ్లినా జనమంతా ఆమెను అక్కున చేర్చుకుని, మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేమన్న జనం...సాయన్న కుటుంబానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన పార్టీకి తప్పనిసరిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు కుమార్ ముదిరాజ్, దేవులపల్లి శ్రీనివాస్, నరేశ్, ధన్ రాజ్, ఆంజనేయులు, నర్సింహ, గౌస్, శ్యాంరెడ్డి, వాహెబ్, చంద్రకాంత్, దేవరాజ్, మహేశ్, ప్రవీణ్, ప్రకాశ్, నాగేశ్, బాలరాజ్, రఫీక్, అజీమ్, నజీర్, యూసుఫ్ బీ, యాసిన్, జంగిల్ రాజు, అబ్బు, రవి, కమలమ్మ, కుమార్ గౌడ్, నాగరాజు, జిలానీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రెండో వార్డు పాదయాత్రలో భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు



అన్నానగర్‌లో నిర్వహించిన పాదయాత్రలో కరపత్రం అందించి ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత



పాదయాత్రకు ఘనస్వాగతం పలుకుతున్న స్థానిక వార్డు ప్రజలు



అన్నానగర్ చౌరస్తాలో గాజుల బండి వద్ద గాజులు కొనుగోలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు



బొల్లారం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ భువనేశ్వరి దేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



మారేడ్‌పల్లి: మోండా డివిజన్ కుమ్మరిగూడలోని శ్రీ రాజ రాజేశ్వరి దేవి ఆలయంలో శనివారం భవానీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

## పాదయాత్ర ఏర్పాట్లపై సమీక్ష



పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జక్కుల నివేదిత

కంటోన్మెంట్, అక్టోబర్ 21: ఈనెల 26న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత నియోజకవర్గంలోని ఐదో వార్డులో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో పాదయాత్ర ఏర్పాట్లపై బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత కార్ఖానాలోని ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత కార్యాలయంలో శనివారం ఐదో వార్డుకు చెందిన ప్రజాప్రతినిధులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, పాదయాత్రను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిరణ్, పెద్దల నర్సింహ యాదవ్, పెంట శ్రీహరి, శ్రీనివాస్, గంటా రాజు, బబ్లు, నరేశ్, నవీన్ కుమార్, నరేశ్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, అనిల్, వంగల మల్లేశ్ పాల్గొన్నారు.



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత శుక్రవారం రాత్రి ఆరోవార్డులోని పలు చోట్ల దుర్గా మండపాలను సందర్శించారు. అనంతరం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ బాగుండాలని ప్రార్థించారు. ఈ వేడుకల్లో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 21:చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 19న సాయంత్రం ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైల్లోంచి ప్రమాదవ శాత్తు జారి కింద పడడంతో...రెండు కాళ్లు విరగడంతో పాటు...తలకు బలమైన గాయం అయింది. వెంటనే రైల్వే సిబ్బంది 108 అంబులెన్స్ ద్వారా చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.